తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
06, జూన్, 2026

# పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- 12.30 లక్షల ఎకరాలకు సాగునీటి లక్ష్యం**
**- నాగర్ కర్నూల్ జిల్లాలో విస్తృత పర్యటన**

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, జూన్ 5 (జనంసాక్షి):** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించేందుకు రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రొహిబిషన్, ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పాడి పరిశ్రమ, క్రీడల అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తదితరులతో కలిసి పలు సాగునీటి ప్రాజెక్టులను పరిశీలించారు. గురువారం రాత్రి సోమశిల అతిథి గృహంలో బస చేసిన ముఖ్య మంత్రి, శుక్రవారం ఉదయం కొల్లాపూర్‌లోని మంత్రి జూపల్లి కృష్ణారావు నివాసానికి చేరుకున్నారు. అక్కడ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు, మొక్కలు అందజేసి శాలువా లతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి నివాసంలో అల్పాహారం చేసిన ముఖ్యమంత్రి, అక్కడికి వచ్చిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయ కులతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.





తదుపరి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్‌ఎల్‌ఐ)లోని ప్యాకేజీ-2,3 హెడ్ రెగ్యులేటర్ వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను ముఖ్యమంత్రి తిలకిం చారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఇంజనీర్లు, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల పురోగతి, నిర్మాణ వివరాలను ముఖ్య మంత్రికి వివరించారు.

అనంతరం పీఆర్‌ఎల్‌ఐలో భాగమైన నార్లాపూర్ (అంజనగిరి) రిజర్వాయర్ డెలివరీ సిస్టమ్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి ప్రాజెక్టు నిర్మాణం, నీటి తరలింపు విధానం, ప్రస్తుత పరిస్థితులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. 6.4 టీఎంసీల సామర్థ్యం కలిగిన నార్లా పూర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం తిరుగుజలాలను తరలించి, అక్కడి నుంచి ప్యాకేజీ-4,5లకు నీటిని పంపే విధంగా ప్రాజెక్టును రూపకల్పన చేసినట్లు అధికారులు వివరిం చారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా మొత్తం 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించ డమే లక్ష్యమని అధికారులు తెలిపారు. డెలివరీ సిస్టమ్‌లో ఎనిమిది పంపులు ఏర్పాటు చేయగా, నాలుగు పంపులు ప్రస్తుతం నీటి ఎత్తివేతకు సిద్ధంగా ఉండగా, మరో నాలుగు పంపులు కూడా అందుబాటులో ఉన్నట్లు వివరిం చారు. ప్యాకేజీ-2,3 సుమారు 8.3 కిలోమీటర్లు,



ప్యాకేజీ-4 సుమారు 16 కిలోమీటర్ల పొడవు కలిగి ఉండగా, ప్యాకేజీ-5లోని ఏదుల పంప్‌హౌస్‌కు నీటిని తరలించేలా రూపకల్పన చేసినట్లు తెలిపారు.

నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి ఏదుల పంప్‌హౌస్‌కు నీటిని తరలించడంలో ఉన్న సాంకేతిక అంశాలు, ప్రస్తుత పరిస్థితులు, ఎదురవుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్య దర్శి శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు ప్రాజెక్టుకు సంబం ధించిన పూర్తి వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి ఎంజీకేఎల్‌ఐ పంప్‌హౌస్‌ను సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. ఇదే పర్యటన లో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ సమీపం లోని వట్టెం పంప్‌హౌస్ మూడో లిఫ్ట్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. ఎస్‌జేఆర్‌పీఆర్‌ఎల్‌ఐఎస్ (పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్) కింద చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లా డుతూ, 2020 నుంచి 2023 వరకు ప్రాజెక్టుపై రూ.3,300 కోట్లు ఖర్చుచేయగా, 2023 నుంచి ఇప్పటి వరకు మరో రూ.800 కోట్లు వ్యయం చేసినట్లు తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న సివిల్ పనులను రూ.90 కోట్లతో వచ్చే మూడు నెలల్లో పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. వట్టెం పంప్‌హౌస్‌లో మొత్తం 10 పంపులు ఉండగా, ప్రస్తుతం ఐదు పంపులను అమర్చి విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించినట్లు తెలిపారు. వర్షాకాలంలో నీటి లభ్యత పెరిగిన వెంటనే వెంకటాద్రి రిజర్వాయర్‌కు నీటిని ఎత్తిపోసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 16.74 టీఎంసీల సామర్థ్యం కలిగిన వెంకటాద్రి రిజర్వాయర్‌ను స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టమ్ ప్రకారం విడతల వారీగా నింప నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా 12.30 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అంతేకాకుండా మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, రంగా రెడ్డి, నల్గొండ జిల్లాల ప్రజలకు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీటిని కూడా ఈ ప్రాజెక్టు ద్వారా అందించ నున్నట్లు పేర్కొన్నారు.



ఈ పర్యటనలో ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే ఏన్నం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి.పాటిల్, చీఫ్ ఇంజనీర్ విజయ భాస్కర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కరివేన రిజర్వాయర్ ప్యాకేజీ- 14, 15 పనుల ముమ్మర పరిశీలన..

**- భూ సేకరణపై పూర్తి చేసి యుద్ధప్రాతిపాదికన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**
**- సాగునీరు అందించే లక్ష్యాన్ని త్వరగా సాధించాలి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో జూన్ 05 (జనంసాక్షి):** ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం భూత్పూర్ మండలంలోని పాల మూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ప్యాకేజీ- 14, 15 పనులలో భాగంగా కరి వేన రిజర్వాయర్‌ను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. పనుల పురోగతి, మట్టికట్టల నిర్మాణం, కాంక్రీట్ పనుల తాజా స్థితిగతు లపై ఇంజనీరింగ్ అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు.

కరివేన రిజర్వాయర్ పరిధిలోని పెండింగ్ పనులన్నింటినీ యుద్ధప్రతిపాదికన, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అదికారులు ఆదేశించారు. ప్రాజెక్టు పనులకు సంబంధించి నెలవారీ నివేదికను, అవసర మైన నిధుల వివరాలను ముందే సిద్ధం చేయాలని సూచించారు. నిధుల సమస్య తలెత్తకుండా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.

భూసేకరణ, కోర్టు కేసుల పరిష్కారం: ప్రాజెక్ట్ పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ ను వేగవంతం చేయాలని, కోర్టు స్టే ఆర్డర్లు










ఉన్నచోట తగిన చట్టపరమైన చర్యలు తీసు కుని స్టేలను త్వరగా తొలగించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి జిల్లాలోని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యాన్ని త్వరగా సాధించాలని ముఖ్యమంత్రి అన్నారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమాభివృద్ధి, శాఖ మంత్రి, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీని వాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులు పాల్గొన్నారు.

## గద్వాల సఖి కేంద్రంలో మహిళ అదృశ్యం

**- మహిళ అదృశ్యం..**
**- భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు**




**గద్వాల జూన్ 5(జనంసాక్షి):** మహిళలు,బాలికల రక్షణ,పునరావాసం కోసం ఏర్పాటు చేసిన సఖి కేంద్రం నిర్వహణ భద్రతా వ్యవస్థలపై తాజాగా జరిగిన ఘటనతో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేంద్రం లో ఆశ్రయం పొందుతున్న ఓ మహిళ అదృశ్యమైన విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం ప్రకారం గట్టు మండలానికి చెందిన ఓ మహిళ సఖి కేంద్రంలో ఆశ్రయం పొందు తుండగా ఇటీవల ఎవరికి తెలియకుండా కేంద్రం నుంచి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఆమె గైర్హాజరైన విషయాన్ని గుర్తించిన సిబ్బంది స్వయంగా గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోవడంతో అనంతరం పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది. ఈ ఘటన నేపథ్యంలో కేంద్రంలో అమలవుతున్న భద్రతా ప్రమాణాలు,పర్యవేక్షణ వ్యవస్థలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని కొందరు స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో భద్రతా ఏర్పాట్లు సిబ్బంది విధుల నిర్వహణ,మహిళల కదలికల పర్యవేక్షణ వంటి అంశాల్లో లోపాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రక్షణ కోసం ఆశ్రయం కోరిన మహిళలకే భద్రతపై ఆందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడటం కేంద్ర లక్ష్యాలకు విరుద్ధమని సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో సఖి కేంద్రం నిర్వహణ భద్రతా ప్రమాణాలు,సిబ్బంది బాధ్యతలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద స్పందిస్తూ విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఘటనపై విచారణ కొనసాగుతోం దని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు చేపడతామని వెల్లడించారు. సఖి కేంద్రం వంటి రక్షణాత్మక వ్యవస్థలపై మహిళల్లో విశ్వాసం పెంపొందించేం దుకు అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



**తూప్రాన్, మే 5 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. ఎంఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు తూప్రాన్ డిఎస్పి జె. నరేందర్ గౌడ్ తూప్రాన్ హాజరై మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో తూప్రాన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రాజ్ గౌడ్, ఎస్సై సుభాష్ గౌడ్ పాల్గొన్నారు. అగర్వాల్ సంస్థ ప్రతినిధులు మహాపాత్రో, వసంత్ చక్రవర్తి సంస్థ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు మద్దతు ప్రకటించారు.

# తీగలకుంటపల్లిలో గ్రామ సభ



**కోహెడ, జూన్ 05 (జనంసాక్షి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవమును పురస్కరించుకొని మండలంలోని తీగలకుంటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది. పర్యావరణ దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత – సురేందర్ రెడ్డి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మెక్కలు నాటారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని సర్పంచ్ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా సోమారపల్లిలో ఉపాధి హామీ కార్మికులకు మోదుగా ఆకులతో విస్తారాకులను తయారు పై అవగాహన కలిపించారు. ప్రతిరోజూ గ్రామంలోని పర్యావరణాన్ని కాపాడుతూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్న పారిశుద్య కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భుక్య శారద రాథోడ్, ఉపసర్పంచ్ రాగుల మహేష్, వార్డ్ మెంబర్స్ మనిషా – సంపత్, దయ్యాల స్వప్న –మహేందర్, పెరుగు సంజీవ రెడ్డి, రేవోజు శంకర్, నక్క పరమేశ్వర్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు కొమ్మిడి శారద, శనిగరం పద్మ, అంగన్వాడి టీచర్ దానబోయిన సమ్మవ్వ,ఆశా వర్కర్స్ వేల్పుల పుష్ప, రేవోజు లావణ్య, కరోబార్ మెట్టు వెంకటరెడ్డి, కొమ్మిడి సంజీవరెడ్డి, మూల లక్ష్మారెడ్డి, ఇట్టిరెడ్డి బాల్ రెడ్డి, పెద్దిరెడ్డి ఇట్టి రెడ్డి రాజిరెడ్డి, మ్యాకల మహేందర్ రెడ్డి, లింగంపల్లి నరసింహులు, మెతుకు లక్ష్మారెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు జాలిగం సంపత్ పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలకు కూచంపల్లి విద్యార్థులు



**మెదక్ మే 5 (జనంసాక్షి):** నవంబర్ 2025 సంవత్సరంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలలోలి (ఎన్.ఎం.ఎం.ఎస్) పిఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ కూచన్‌పల్లి నుండి ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్న అయిదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధు మోహన్ శుక్రవారం రోజు ఒక ప్రకటన తెలిపారు. పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థుల పేర్లు సహస్ ప్రిన్స్, సాత్విక్, హార్దిక, లాస్య, సహస్రలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆప్ కమిటీ సభ్యులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచి కూచన్‌పల్లి పాఠశాల నుండి ఎంపిక కావడం పట్ల, అభినందనీయమని మరియు విద్యార్థులు రాబోయే కాలంలో కూడా ప్రతి కాంపిటీటివ్ ఎగ్జామ్‌లో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధుమోహన్ విద్యార్థులు ఉద్దేశించి అన్నారు. ఎన్.ఎం.ఎం.ఎస్ సెలెక్ట్ అయిన విద్యార్థులకు స్కాలర్షిప్ వస్తున్నట్లు తెలిపారు.

# పేటలో కార్గో సేవలు పునః ప్రారంభం..



**పెద్ద శంకరంపేట జూన్ 5 (జనంసాక్షి):** ఆర్.టి.సి. కార్గో సేవలు పెద్ద శంకరంపేటలో చాలా రోజుల విరామం తర్వాత తిరిగి పునః ప్రారంభం అయ్యాయి. శుక్రవారం రోజు నారాయణఖేడ్ డిపో మేనేజర్ సుబ్రమణ్యం చేతుల మీదుగా తిరిగి కార్గో సేవలు పేటలో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు స్థానిక పురోహితులు గుడి చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్గో సేవలను కొనియాడారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎక్కడికైనా పార్శిల్‌లను ఒకే రోజులో కస్టమర్‌కు చేరేలా కార్గో మరింత వేగవంతమైన సేవలను ప్రజల సమీపంలోకి తీసుకొనికోరావాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.యం.ఈ. శ్రీనివాస్. డి.యం. ఇ.రవీందర్. పేట కార్గో ఏజెంట్. కండగట్ల. రాజేష్ ప్రముఖ వేద పండితులు గుడి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై స్పందించిన ఎస్పీ శ్రీనివాసరావు

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సమస్యలపై ఆరా
- లారీలు, టార్పాలిన్ల ఏర్పాటుకు అధికారులకు ఆదేశాలు
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు ఐపీఎస్



**మెదక్, మే 5 (జనంసాక్షి):** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించేందుకు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శుక్రవారం మెదక్‌లోని దయరా పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్‌రెడ్డి, ఎస్ఐ నారాయణతో కలిసి కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించేందుకు సరిపడా లారీలు అందుబాటులో లేక కొనుగోలు ప్రక్రియ ఆలస్యమవుతోందని రైతులు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు బ్లాక్ టార్పాలిన్లు అవసరమని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన ఎస్పీ, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌తో ఫోన్‌లో మాట్లాడి రైతులకు అవసరమైన టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనికి స్పందించిన అదనపు కలెక్టర్ తక్షణమే అవసరమైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ధాన్యం రవాణాకు అవసరమైన లారీల కొరతపై కూడా ఎస్పీ స్పందించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని రైతులకు లారీలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డీఎస్పీ ప్రసన్నకుమార్‌ను ఆదేశించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతుల సంక్షేమానికి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ సహకారం అందిస్తారని, రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగంతో కలిసి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.

# అంగన్వాడిలో.. అన్నప్రాసన



**నిజాంపేట, జూన్ 5 (జనంసాక్షి):** అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని అంగన్వాడి టీచర్ జ్యోతి అన్నారు. నిజాంపేట మండలం నందగోకుల్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రభుత్వం పసిపిల్లలకు గర్భిణి స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని, గర్భిణీలు పసిపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉడేపు జ్యోతి, రాజయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా పర్యావరణ దినోత్సవ వేడుకలు



**కోహెడ జూన్ 05 (జనంసాక్షి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని పార్కులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామసర్పంచ్ బందెల సుజాత బాలకిషన్ స్వయంగా మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ పచ్చదనం పెంపకం కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్, ఉప సర్పంచ్ కందాల వెంకటేష్, అలాగే వార్డు సభ్యులు జాలిగం స్వప్న, పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణలో నిరంతరం శ్రమించే ఏ ఎన్ ఎం మశీజుల, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గజ్వేల్ కాంగ్రెస్‌లో ఏకపక్ష నియామకాలు వద్దు

- పాత కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యం ఇవ్వాలి
- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎదుట గజ్వేల్ నేతలు



**తూప్రాన్, జూన్ 5 (జనంసాక్షి):** గజ్వేల్ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత అసంతృప్తి మరోసారి బహిర్గతమైంది. గతంలో జరిగిన మార్కెట్ కమిటీలు, పార్టీ పదవుల నియామకాలపై తీవ్ర అసంతృప్తితో గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు నేరుగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ను కలిసి తమ గోడును వినిపించారు.

పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్యకర్తలను పక్కనపెట్టి, కొందరి సూచనల మేరకే మార్కెట్ కమిటీలు, ఇతర నామినేటెడ్ పదవులు కట్టబెట్టారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన వారిని విస్మరించి, ఎన్నికల సమయంలో మాత్రమే పార్టీలోకి వచ్చిన వారికి పదవులు కట్టబెట్టడం వల్ల నిజమైన కాంగ్రెస్ కార్యకర్తల్లో తీవ్ర నిరాశ నెలకొందని వారు పీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా స్పందించిన మహేష్ కుమార్ గౌడ్, ఇకపై ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి ప్రీతంకు ప్రత్యేకంగా సూచనలు చేస్తూ, రానున్న పీఏసీఎస్ చైర్మన్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాల విషయంలో స్థానిక కార్యకర్తలు, సీనియర్ నాయకులు, పార్టీకి అంకితభావంతో పనిచేసిన పాత కాంగ్రెస్ కుటుంబాలను సంప్రదించాల్సిందేనని ఆదేశించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

గజ్వేల్ కాంగ్రెస్‌లో కొంతకాలంగా కొనసాగుతున్న “వర్గపోరు” మరియు “ఏకపక్ష నిర్ణయాల”పై నాయకులు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కోసం కష్టపడిన కేడర్‌ను విస్మరిస్తున్నారనే విమర్శలు క్షేత్రస్థాయిలో పెరుగుతున్న తరుణంలో ఈ భేటీ జరగడం గమనార్హం.

దీనిపై స్పందించిన ప్రీతం, త్వరలోనే గజ్వేల్ నియోజకవర్గ స్థాయి విస్తృత కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి, అన్ని మండలాల నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తామని తెలిపారు. ఇకపై పదవుల కేటాయింపులో పారదర్శకత పాటిస్తూ, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గజ్వేల్ కాంగ్రెస్‌లో పెరుగుతున్న అసంతృప్తిని అధిష్టానం ఎలా చక్కదిద్దుతుందనే అంశం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే ఇప్పటికే జరిగిన నియామకాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన నాయకులు, భవిష్యత్తులోనైనా పార్టీ కోసం కష్టపడిన వారికి న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నారు.

# భారతీయ జనతా పార్టీని బలోపేతం చేద్దాం...

**- బూత్ స్థాయిలో కార్యకర్తలను బలోపేతం చేద్దాం**

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్**



**సంగారెడ్డి, జూన్ 05 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీని బలోపేతానికి బిజెపి శ్రేణులు సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు అదెల్లి రవీందర్ ఎడ్ల రమేష్ పేర్కొన్నారు. బీరంగూడలో జరిగిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం అమీర్పూర్ పట్టణ కన్వీనర్ ఆగరెడ్డి అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలోని అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ పోలోపేతం అయిందని వచ్చే సాధార ణంగా ఎన్నికల వరకు తెలంగాణ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీని బలంపత్రం చేసే బాధ్యత ప్రతి బిజెపి నాయకులు, కార్యకర్తల పై ఉందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, ప్రజాసంక్షేమ కార్యక్రమలు పెద్ద ఎత్తున ప్రజలకు చేరే విధంగా ప్రతి బీజేపీ అభిమానం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో అమీన్పూర్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగర వెయ్యాలని అన్నారు. ఇందులో భాగంగా శక్తి కేంద్రాలు ఏర్పాటుచేశారు. పట్టణ కన్వీనర్‌గా ఆగరెడ్డి, కో- కన్వీనర్‌గా లక్ష్మణ్‌గుప్త, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి రమేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ ఆగరెడ్డి, కో కన్వీనర్ లక్ష్మణ్ గుప్తా, ప్రధాన కార్యదర్శులు రమేష్, రమేష్ రెడ్డి, శ్రవణ్, మహిళ మోర్చ ప్రధాన కార్యదర్శి తులసి, గోపి, గోపాల్, మహేష్ పాల్గొన్నారు.

# 'ఏక్ పెడ్ మాకే నామ్ పే' కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు



**మెదక్, జూన్ 5 (జనంసాక్షి):** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, భార తీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యాల యంలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా అధ్య క్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని, 'ఏక్ పెడ్ మాకే నామ్ పే' (తల్లి పేరు మీద ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

**కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..**

ప్రతి బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు తప్పనిసరిగా 'ఏక్ పెడ్ మాకే నామ్ పే'లో భాగంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, జూన్ 10వ తేదీ నాటికి 12 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆయనకు శుభా కాంక్షలు తెలియజేశారు. పర్యావరణ సమ తుల్యత కోసం త్వరలోనే మెదక్ - ఎల్కతుర్తి జాతీయ రహదారికి ఇరువైపులా భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎంపీ ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్య క్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్య దర్శులు ఇర్ల రజిత్ రెడ్డి, సంఘసాని సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, కార్యదర్శి కల్కి నాగరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, పబ్బా సత్యనారాయణ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఎల్.ఎన్. రెడ్డి, పట్టణా ధ్యక్షులు నాయిని ప్రసాద్, సర్పంచ్ బెండ వీణ, కౌన్సిలర్ అఖిల భరత్, మండల అధ్య క్షులు సంతోష్ చారి, శ్రీనివాస్, జిల్లాశాఖ పదాధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గంజి నవీన్ జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా బిఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి**



**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 5 (జనంసాక్షి):** మెదక్ నియోజకవర్గం బీఆర్ఎస్‌వి నాయ కులు గంజి. నవీన్ జన్మదిన వేడుకలు మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి, తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరా బాదులోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. నవీన్‌తో కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. యువతలో సేవాభావం, నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగుతున్న గంజి నవీన్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాసేవ లో ఆయన మరింత చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నవీన్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గంజి నవీన్ మాట్లాడుతూ... తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన కంఠరెడ్డి తిరుపతిరెడ్డి గారికి, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు, యువ నాయకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి

**- హరితహారం లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరు కృషిచేయాలి**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర**

**సంగారెడ్డి ప్రతినిది, జూన్ 05 (జనంసాక్షి):**

పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, న్యాయస్థాన సముదాయం, సంగారెడ్డి లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

**ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ..**

ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదిన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసు కోవడానికి ఈ రోజున కొన్ని చర్యలు చేపట్టాలి అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు హరిత హారం లక్ష్య సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్క లు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని, భవిష్యత్ తరాలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆమె పేర్కొన్నారు. కోర్టు ప్రాంగణంలో వివిధ రకాల



మొక్కలు నాటడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తికే జయంతి, మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి డి.మాధవి కృష్ణ, నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.సతీష్‌కుమార్, పోక్సో కోర్టు న్యాయ మూర్తి ఆర్. శ్రీలేఖ,కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ బి. సౌజన్య, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి డివిఆర్ తేజో కార్తీక్, బి. దీప్తి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి సాల్మ ఫాతిమా, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే.ధనలక్ష్మి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి, మొబైల్ కోర్టు టీ.దుర్గా రాణి, అమీషి జాజియాన్, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జికం ఎక్సైజ్ కోర్టు, అమీషి జాజియాన్,డి అశోక్ బార్ సోసియేషన్ సెక్రటరీ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులకు 5నెలల బకాయిలు చెల్లించాలి

**- కనీస సౌకర్యాలు కల్పించాలి**

**- సీఐటీయూ జిల్లా కోశాధికారి కడారి నాగరాజు**



**నర్సాపూర్ జూన్ 5 (జనంసాక్షి):** మిషన్ భగీరథ (భూరత్న) కాంట్రాక్టు కార్మికులకు గత 5నెలలుగా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, స్కూల్ ప్రారంభం అవుతున్న సమ యంలో వేతనాలు రాకపోవడంతో మనోవేదన తో సతమాతవుతున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు ఆవేదన వ్యక్తం చేసారు. శుక్రవారం నర్సాపూర్ చిల్డ్రన్స్ పార్క్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరలా నుండి BRC (భూరత్న కాంట్రాక్టు) లో పనిచేస్తున్న 10 మండలాల కార్మికులు సుమారు 140 మంది పనిచేస్తున్న వారికీ సౌకర్యాలు కల్పించడంలో, నెల నెల వేతనం వేతనాలు చెల్లించేదంట్లో తీవ్ర అలసత్వం చూపిస్తున్నారని మండి పడ్డారు. ఒకవైపు పెరుగుతున్న ధరలు మరొక వైపు సమయానికి వేత నాలు రాకపోవడంతో కార్మికులు అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారని గుర్తుచేసారు. ఒకొక్క లైన్ మెన్ కీ 5 నుండి 8 గ్రామాలు తిరగాల్సి వచ్చిన ఇచ్చే 8500 నుండే పెట్రోల్ పోసుకొని తిరుగుతున్నారని వారికీ పెట్రోల్ అలావెన్స్ ఇవ్వాలని కోరారు. సమయానికి వేతనాలు రావడం లేదని కొంతమంది కార్మికులు మానివేసిన చోట కొత్త కార్మికులను తీసుకున్న వారికీ ESI, PF సౌకర్యం కల్పించకపోవడం మూలంగా సుమారు 30 మంది కార్మికులు నష్టపోతున్నరన్నారు.

పెండింగ్ వేతనాలు, సేఫ్టీ వస్తువులు (షూస్, డ్రెస్, టార్చ్ లైట్ ) కల్పించాలని, కార్మికులు వారవారం లాంగషిట్ అంటే సమయానికి సర్పంచ్, కార్యదర్శి లు దొరకాక ఇబ్బందులు ఎదురకొంటున్నారు కాబ్బటి నెలకు ఒకసారి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో నర్సింలు, కుమార్, సురేష్, భాస్కర్, అశోక్, భిక్షపతి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# బివిఆర్ఐటిలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**నర్సాపూర్, జూన్ 5 (జనంసాక్షి):** నర్సాపూర్ సమిపంలోని (బీవీఆర్ ఐటీ) సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం పర్యావర ణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరి రక్షణ, సుస్థిర అభివృద్ధి వాతావర ణ మార్పులపై అవగాహన కల్పిం చే లక్ష్యంతో కళాశాల ప్రాంగణం లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్ సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డా. అభ్రదీప్ మజుందర్ ,ముఖ్య అతిథిగా హాజరై "సేవ్ క్లైమేట్ అండ్ సేవ్ ఎర్త్" ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు సుస్థిరమైన జీవన వాతావర ణాన్ని అందించేందుకు ప్రతి వ్యక్తి ప్రకృతి వనరులను సంరక్షించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. ఎస్. కృష్ణారావు, కళాశాల అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ బి. బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలానికి ముందే జాతీయ రహదారి-65పై పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలి

**- రోడ్డు విస్తీర్ణ పనులను త్వరగా పూర్తి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**
**- రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి, టౌన్ జూన్ 5 (జనంసాక్షి):** జాతీయ రహదారి-65పై సంగారెడ్డి నుండి పటాన్‌చెరు వరకు కొనసాగుతున్న రోడ్డు విస్తరణ, నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు, వాటర్ లాగింగ్ పాయింట్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ స్తంభాల తరలింపు, నీటి పైప్‌లైన్ల షిఫ్టింగ్, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత ఏడాది ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో పని చేయాలని సూచించారు.

ప్రమాదాలకు ఆస్కారం ఉన్న బ్లాక్ స్పాట్ల వద్ద తాత్కాలిక భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీలపై స్లాబులు ఏర్పాటు చేసి మూసివేయాలని చెప్పారు. అవసరమైన చోట వాటర్ పైప్‌లైన్లను వెంటనే షిఫ్ట్ చేయడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని జాతీయ రహదారి అధికారులకు సూచించారు.

రోడ్డు విస్తరణ పనులకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తక్షణమే తరలించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్, యుటిలిటీల షిఫ్టింగ్ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. అలాగే రోడ్డు విస్తరణకు ప్రభావితమవుతున్న నివాస భవనాల యజమానులకు పరిహారం చెల్లించి తొలగింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. జాతీయ రహదారి పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రహదారికి ఇరువైపులా ఎక్కడా చెత్తాచెదారం పేరుకు పోకుండా మున్సిపల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

పెద్దాపూర్ పట్నం డాబా ఎదురుగా ఉన్న కల్వర్టును పరిశీలించిన కలెక్టర్, వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా కల్వర్టు వెంట్లను ముందుగానే శుభ్రపరిచి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీలు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఆర్ అండ్ బీ అధికారులు, జాతీయ రహదారుల డీఈఈ రామకృష్ణ, ఈఈ శ్రవణ్ ప్రకాష్, జీఎం రమేష్, ఆర్‌కేసీపీఎల్ కాంట్రాక్టర్ జయప్రకాష్, సంగారెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్లు, డీఎస్పీలు, ఆర్డిఓ,తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పెరకబండ భూమి వివాదంలో ఇరువర్గాలపై బైండ్ ఓవర్ చర్యలు

**- శాంతిభద్రతలకు భంగం కలగకుండా హెచ్చరిక**
**- తహసిల్దార్ శ్రీకాంత్**




**బెజ్జంకి, జూన్5, (జనంసాక్షి):** మండలంలోని పెరకబండ గ్రామంలో భూమి వివాదానికి సంబంధించి తలెత్తిన ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో శుక్రవారం తహసీల్దార్ కె.శ్రీకాంత్ ఇరువర్గాలపై బైండ్ ఓవర్ చర్యలు చేపట్టారు.సంబంధిత వ్యక్తులను కార్యాలయానికి పిలిపించి వారి వాదనలు విన్న అనంతరం ముందస్తు జాగ్రత్త చర్యగా బైండ్ ఓవర్ చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కేసులో కొంపెల్లి శంకర్, కొంపెల్లి తిరుపతి, కొంపెల్లి రామ్‌చంద్రం పోశన్న, కొంపెల్లి రాధ,కొంపెల్లి రాజేశ్వరి తదితరులు తహసీల్దార్‌ను కలిసి తమ వాదనలు వినిపించారు.భూమి వివాదం నేపథ్యంలో గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఇరువర్గాలు చట్టాన్ని గౌరవించాలని,ఎలాంటి ఘర్షణలకు పాల్పడవద్దని తహసీల్దార్ శ్రీకాంత్ సూచించారు. వివాదానికి సంబంధించిన అంశాలను చట్టపరంగా పరిష్కరించుకోవాలని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సంబంధిత కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత లక్ష్మీపూర్ గ్రామం లక్ష్యంగా గ్రామసభ

**- పర్యావరణ పరిరక్షణకు గ్రామస్థుల ప్రతిజ్ఞ**



**బెజ్జంకి, జూన్05, (జనంసాక్షి):** మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సర్పంచ్ ముక్కిస కవితరత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి,గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు. ఉపాధిహామీ పనుల్లో భాగంగా కార్మికులతో మోతుకు ఆకులతో ఇస్త్రార్లు తయారు చేయించారు. ప్లాస్టిక్ ప్లేట్లు,టీ గ్లాసులు,వాటర్ గ్లాసులు, కవర్ల వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అవగాహన కల్పించారు. సహజసిద్ధమైన మోతుకు ఆకుల ఇస్త్రార్ల వినియోగం పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా గ్రామీణ ఉపాధికి కూడా దోహదపడుతుందని తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని,నిల్వ నీటి ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ లేదా ఆయిల్ బాల్స్ వినియోగించి దోమల వ్యాప్తిని అరికట్టాలని గ్రామసభలో తీర్మానించారు. విషజ్వరాలు ప్రబలకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రేణుక, పంచాయతీ కార్యదర్శి కిషన్,గ్రామ పాలకవర్గ సభ్యులు అనసూయ, సంధ్య, శ్రీనివాస్ రెడ్డి, తిరుమల పద్మ, అర్జున్, రమణా రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజిరెడ్డి, సత్తిరెడ్డి, సీఏ లావణ్యతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇసుగారి అరుణ్ కుమార్



**శివ్వంపేట, జూన్5 (జనంసాక్షి):** శివంపేట మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన ఇసుగారి అరుణ్ కుమార్ ఎంపికయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా అరుణ్ కుమార్ కాంగ్రెస్‌పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానవర్గం అరుణ్ కుమార్ సేవలను మరింత విస్తృతపరచాలని ఉద్దేశంతో హైకమాండ్ ఆదేశాల మేరకు, తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివచరణ్ రెడ్డి శుక్రవారం అరుణ్ కుమార్‌ను శివ్వంపేట మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు ఇసుగారి అరుణ్ కుమార్ మాట్లాడుతూ బూత్‌స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తునట్లు అరుణ్ కుమార్ తెలిపారు.

# పవన్ కళ్యాణ్ తెలంగాణలో చిచ్చు పెట్టకు

**- భారతదేశంలో ఎక్కడైనా పోటీ చేసుకో**
**- తెలంగాణ త్యాగాల గడ్డ రక్తం చిందించిన నేల ఖబర్దార్ బిడ్డ**
**- తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి లేకుంటే తెలంగాణలో అడ్డుకుంటాం**
**- తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గం ఇన్చార్జి వీరప్ప గారి రమేష్ గౌడ్**

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 5 (జనంసాక్షి):** తెలంగాణ త్యాగాల గడ్డ అని ఉద్యమాల కోసం రక్తం చిందించిన నేల అనేక పోరాటాలతో తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకుని అమరులైన అసలైన ఉద్యమకారుల గడ్డ కబర్దార్ బిడ్డ పవన్ కళ్యాణ్ వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేదంటే తెలంగాణలో పవన్ కళ్యాణ్ అడ్డుకుంటామని తెలంగాణ రక్షణ సేన మెదక్ నియోజకవర్గం ఇన్చార్జి వీరప్ప గారి రమేష్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తెలంగాణలో రెండు రాష్ట్రాల చిచ్చు పెట్టి తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా ఉన్నాయని ఆయన హెచ్చరించారు. భారతదేశంలో రాజ్యాంగబద్ధంగా ఎవరైనా ఎక్కడైనా పోటీ చేసుకోవచ్చని దాని మేము అడ్డుకోబమని తెలంగాణ ప్రజల మీద నువ్వు చేసిన వ్యాఖ్యలకు కచ్చితంగా అడ్డుకుంటామని తెలంగాణ రక్షణ సేన హెచ్చరించే తెలంగాణ మహిళల మీద పవన్ కళ్యాణ్ కార్యకర్తలు పిచ్చి పిచ్చి బూతులతో మెసేజ్లు పెట్టడం పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి హోదాలో ఆంధ్ర రాష్ట్రానికి అభివృద్ధి చేయడానికి లేదా కార్యకర్తలు విమర్శించడానికి అని ఆయన దుయ్యబట్టారు భారతదేశంలో 29 రాష్ట్రాలకు తెలంగాణలో ఆర్థికంగా ఉద్యోగ పరంగా బతుకు తెరువు కోసం తెలంగాణ రాష్ట్రం అన్నం పెడుతుందని తెలంగాణ త్యాగాల గడ్డ అని ఉద్యమాలతో రక్తం చిందించిన తెలంగాణ వీరులు ఉన్నారని ఇవన్నీ మరచి పవన్ కళ్యాణ్ పిచ్చికూతలు కోస్తున్నారని తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పకపోతే తెలంగాణలో కచ్చితంగా అడ్డుకుంటామని తెలంగాణ రాష్ట్ర సేన తరపున వీరపారి రమేష్ గౌడ్ హెచ్చరించారు.




# మెదక్ ఫైర్ డిపార్ట్మెంట్లో సంవత్సరం నుండి జీతాలు లేవు

**మెదక్ మే 5 (జనంసాక్షి):** మెదక్ ఫైర్ డిపార్ట్మెంట్ లోని ఔట్సోర్సింగ్ పని చేస్తున్న స్లీపర్ లికంప్యూటర్ ఆపరేటర్ వీరికి గత సంవత్సరం నుండి జీతాలు ఇవ్వడం లేదు ఆందోళ మెదక్ లోని ఔట్సుర్సింగ్ పని చేస్తున్న స్లీపర్ కంప్యూటర్ ఆపరేటర్ వీరికి ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు కంటిన్యూషన్ ఆర్డర్ రాలేదు జీతాలకు చాలా ఇబ్బంది డిఫరెంట్ గవర్నమెంట్ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు వీళ్లను వీధిలోకి తీసుకోలేరు కంటిన్యూషన్ ఆర్డర్ రాలేదు తెలంగాణ ప్రభుత్వం ఒక సంవత్సరం కాలం నుంచి ఖాళీగా ఉంటూ కూలి నాలి చేసుకుంటే మీకు జీవనోపాధి కొనసాగిస్తున్న ఈ స్వీపర్ ఔట్సోర్సింగ్, కంప్యూటర్ ఆపరేటర్ చాలా బతకులో అర్థం కావడం లేదు విధులు నిర్వహించలేక డబ్బులు ఇబ్బంది పడుతున్నాము గత ఏప్రిల్ నుంచి 2024నుంచి 2026 వరకు ఇప్పటివరకు పని చేసిన జీతాలు ఇవ్వలేదు. ఇది ఇది ఏంటి అని వివరణ అడగక జిల్లా డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ గారు ఆర్థిక శాఖ నుంచి మాకు కంటిన్యూస్ ఆర్డర్ వీరికి బిల్లులు చేసుకోమని ఎలాంటి జీవో రాలేదని చెప్తున్నారు. ఇప్పటికైనా మా యొక్క అవుట్సోర్సింగ్ చిన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కంటిన్యూస్ ఆర్డర్ ఇవ్వవలసిందిగా ఆర్థికశాఖ కోరుకుంటున్నాము.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**- న్యాయమూర్తి ఎం.హేమలత**



**నర్సాపూర్ జూన్ 5 (జనంసాక్షి):** ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని న్యాయమూర్తి ఎం హేమలత అన్నారు నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎం. హేమలత మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించేందుకు కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. మొక్కలు పెరిగి వృక్షాలుగా మారడం ద్వారా మానవాళికి అవసరమైన ప్రాణవాయువును అందిస్తాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయని తెలిపారు. అలాగే, వృక్ష సంపద పెరగడం వల్ల సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని, పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ ద్వారానే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం...

**- సిసి రోడ్లు పనులు ప్రారంభించిన సర్పంచ్ సప్న ఉషయ్య, ఉప సర్పంచ్ నిర్మల శేఖర్ యాదవ్**



**కొల్చారం, జూన్ 5, (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. సిసి రోడ్డు నిర్మాణం పనుల కొరకు ఎంపీ నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరు అయినవి అని గ్రామ సర్పంచ్ స్వప్న ఊషయ్య తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఒకటవ వార్డు, పదవ వార్డులలో నూతనంగా చేపట్టనున్న 250 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణ పనులు శుక్రవారం గ్రామ సర్పంచ్ స్వప్న ఊషయ్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలపడమే తమ ప్రధాన లక్ష్యమని ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. నాణ్యత ప్రమాణాలతో ఈ రోడ్డు పనులను గడువులోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ నిధుల నుండి మంజూరు చేయించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చందాపురం నిర్మల శేఖర్ యాదవ్ , మాజీ సర్పంచ్ తిరునగరి గోదావరి, వెంకట రాములు ,పంచాయతీ సెక్రెటరీ మమత, వార్డు మెంబర్స్ అక్కిం ప్రవీణ్ యాదవ్, తోశ నవీన్, పసుల రేఖ యాదగిరి, నాయకులు ఎంచర్ల శేఖర్ యాదవ్,ఎంబరి శేఖర్ వడ్ల సంతోష్ కుమార్ గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు గొల్ల విజయ మోహన్



**జోగులాంబ గద్వాల ప్రతినిధి మే 5 (జనంసాక్షి):** గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెక్రటరీ ఎన్నికల్లో అధికారిక విజయ్ మోహన్ ప్రధాన ప్యానెల్ అభ్యర్థి భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన ఈ పోటీలో ప్రత్యర్థిపై స్పష్టమైన ఆధిక్యతను కనబరిచారు. మార్కెట్ యార్డ్ పరిధిలోని ఓటర్లు ఉదయం నుంచే భారీగా తరలివచ్చి ఓటు హక్కు వినియో గించుకున్నారు. లెక్కింపు ప్రారంభం నుంచే ఏకపక్షంగా సాగిన రౌండ్లలో, విజేత అభ్యర్థి విజయ మోహన్ తన సమీప ప్రత్యర్థి పై రికార్డు స్థాయి 97 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఇప్పటికే గొల్ల విజయమోహన్ 3 పర్యాయాలు జనరల్ సెక్రెటరీగా తన సత్తాను చాటుతూ గెలుపొందారు. గొల్ల విజయమోహన్ కు మొదటి నుంచి రైతు అనుచరుడని, రైతు బాంధవు డని, కలగోలుపు వ్యక్తి అని ఆదరణ ఉందంటూ, రైతు సంక్షేమం, యార్డ్ అభివృద్ధి ఎజెండాతో బరిలోకి దిగిన ప్యానెల్‌కే ఓటర్లు పట్టం కట్టారు. ఫలితం వెలువడగానే అభ్యర్థి అనుచరులు, రైతులు, వ్యాపారులు మార్కెట్ యార్డ్ వద్ద పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సెక్రటరీ మాట్లాడుతూ, తన గెలుపునకు సహకరించిన ఓటర్లకు, మద్దతుదారులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. యార్డులో మౌలిక వసతుల కల్పనకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు.

# పాత ఎంపీడీవో కార్యాలయ భవనం కోర్టుకు అప్పగింత

**- జులై 31లోపు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు జిల్లా న్యాయమూర్తి ఆదేశం**
**- ఆగస్టులో కోర్టు ప్రారంభానికి సన్నాహాలు - మౌలిక వసతుల కల్పనకు రూ.30 లక్షలు మంజూరు**
**- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన జిల్లా న్యాయమూర్తి**





**తూప్రాన్, జూన్ 5 (జనంసాక్షి):** తూప్రాన్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కోర్టు ఏర్పాటు కల సాకారం కానుంది. తూప్రాన్ పట్టణంలో కోర్టు స్థాపనకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రతిపాదిత కోర్టు భవనంగా గుర్తించిన పాత ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని జిల్లా న్యాయమూర్తి శ్రీమతి నీలిమ, అదనపు జిల్లా న్యాయమూర్తి సంతోష్ కుమార్ శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించి కోర్టు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సందర్భంగా పాత ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని కోర్టు అవసరాల కోసం అధికారికంగా అప్పగించారు. భవనాన్ని పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి, కోర్టు కార్యకలాపాలకు అవసరమైన అన్ని వసతులు కల్పించేలా మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జులై 31వ తేదీలోపు అన్ని మరమ్మతులు, అభివృద్ధి పనులు పూర్తి చేసి భవనాన్ని సిద్ధం చేయాలని కాంట్రాక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**రూ.30 లక్షలతో ఆధునిక సౌకర్యాలు:**

తూప్రాన్ కోర్టు ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, భవన మరమ్మతులు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, ఫర్నిచర్, కోర్టు హాళ్లు, న్యాయమూర్తుల గదులు, న్యాయవాదుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, రికార్డు గదులు, ప్రజల కోసం నిరీక్షణ మందిరాలు తదితర సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఇప్పటికే రూ.30 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో భవనాన్ని పూర్తిస్థాయిలో ఆధునికీకరించి కోర్టు నిర్వహణకు అనువుగా తీర్చిదిద్దనున్నారు. ఆగస్టులో కోర్టు ప్రారంభం

పనులు నిర్ణీత గడువులోగా పూర్తైతే ఆగస్టు నెలలోనే తూప్రాన్ కోర్టు కార్యకలాపాలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నట్లు న్యాయ శాఖ వర్గాలు తెలిపాయి. కోర్టు ప్రారంభం కావడం ద్వారా తూప్రాన్‌తో పాటు పరిసర మండలాల ప్రజలకు న్యాయసేవలు మరింత చేరువ కానున్నాయి. ప్రస్తుతం చిన్న, మధ్యస్థాయి న్యాయ వ్యవహారాల కోసం మెదక్, సంగారెడ్డి, గజ్వేల్, సిద్దిపేట తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్న ప్రజలకు ఇక స్థానికంగానే న్యాయం అందుబాటులోకి రానుంది.

**ప్రజల చిరకాల కోరిక నెరవేరుతున్న వేళ:**

తూప్రాన్ పట్టణం వాణిజ్య, విద్యా, పరిపాలనా కేంద్రంగా అభివృద్ధి చెందినప్పటికీ కోర్టు లేకపోవడం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. కోర్టు ఏర్పాటుకు స్థానిక న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థలు ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ వచ్చారు. తాజాగా జిల్లా న్యాయమూర్తి స్వయంగా భవనాన్ని పరిశీలించడం, నిధుల మంజూరు, పనుల గడువు నిర్ణయించడం వంటి పరిణామాలతో కోర్టు ఏర్పాటు ప్రక్రియ వేగం పుంజుకుంది.

**పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల నాటకం:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయమూర్తి శ్రీమతి నీలిమ, అదనపు జిల్లా న్యాయమూర్తి సంతోష్ కుమార్‌లు ప్రతిపాదిత కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ హరితహారం కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. తూప్రాన్‌లో కోర్టు ఏర్పాటు ప్రక్రియకు జిల్లా న్యాయమూర్తి పర్యటన కీలక మలుపుగా మారగా, ఆగస్టు నాటికి కోర్టు అందుబాటులోకి వస్తుందన్న ఆశాభావం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, డీఎస్పీ నరేందర్ గౌడ్, ఎంపీడీవో సతీష్, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, న్యాయవాదులు బొడ్డు శ్రీనివాస్, ఎం. అశోక్, వేణుగోపాల్ చారి, శివకుమార్, శ్రీపతిరావు, అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీసు, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ఇటిక్యాల, జూన్ 05 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యానికి కృషి చేయాలని ఇటిక్యాల సర్పంచ్ జీవేందర్ రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఇటిక్యాల మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులతో కలసి మొక్కలు నాటారు. గ్రామీణ స్థాయిలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నేటి వాతావరణ పరిస్థితులలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, ఉష్ణోగ్రతల పెరిగి పర్యావరణ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా చాగాపురం, పెద్దదిన్నె, నక్కలపల్లి, మునగాల, మొగలి రావులచెరువు గ్రామాలలో ప్రజలు, అధికారులు మొక్కలు నాటారు.

# సీఎం సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**మిడ్జిల్, జూన్ 5 (జనంసాక్షి):** జడ్చర్ల నియోజకవర్గంలోని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు మంజూరు చేయించి అభివృద్ధి దిశగా సాగే విధంగా నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్లే కార్యక్రమంలో మండల ప్రజలు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాలనుసారం మండలంలోని ప్రతి గ్రామపచాయతీ నుండి ఆయా గ్రామాల సర్పంచుల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజలు భారీగా తరలి వెళ్లారు.

# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయానికి ఫ్రిడ్జ్ వితరణ



**మల్దకల్ జూన్ 5 (జనంసాక్షి):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శేషంపల్లి గ్రామానికి చెందిన నాయికి సరస్వతి తిమ్మారెడ్డి దంపతులు ఫ్రిడ్జ్ ని బహుకరించారు. శుక్రవారం దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఫ్రిడ్జని అందజేశారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించిన అనంతరం వారికి స్వామివారి శేషవస్త్రం తీర్థప్రసాదాలు ఫోటోను అందజేశారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి



**మల్దకల్ జూన్ 5(జనంసాక్షి):** మండల పరిధిలోని అమరవాయి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎం చంద్ర శేఖర్ రెడ్డి (86) అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయన మృతి పట్ల గ్రామ సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీపీలుసత్యరెడ్డి, రాజారెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలియజేశారు.

# ప్రజల ప్రాణాలకు విలువ లేదా?

**- ఏదైనా జరిగితేనే స్పందిస్తారా విద్యుత్ అధికారులు**

**అయిజ, జూన్ 05(జనంసాక్షి):** విద్యుత్ ట్రాన్స్ఫారంకు ఇరువైపులా కంచను ఏర్పాటు చేయాలని, ఏదైనా అనర్థం జరిగేవరకు విద్యుత్ అధికారుల స్పందించరా? ప్రజల ప్రాణాలకు విలువ లేదా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయిజ పట్టణ కేంద్రంలో రాయచూరు రోడ్డు - నూతన పోలీసు స్టేషన్ వద్ద, టీ టైం ఎదురుగా, రోడ్డు ప్రక్కన గత కొన్ని నెలలుగా నూతన విద్యుత్తు ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. కానీ అక్కడ టీ టైం హోటల్ ఉండడంతో ప్రజలు ఎక్కువ శాతం అక్కడ కాలం గడుపు తూ ఉంటారు,కాబట్టి ప్రక్కననే విద్యుత్తు ట్రాన్స్ఫారం ఉన్నందున భయాందోళనలు వ్యక్తం చేస్తున్న ప్రజలు. ఏదైనా జరిగితేనే స్పందిస్తారా? వర్షా కాలం మొదలు కావడంతో, విద్యుత్ అధికారులు దీనిపై స్పందించి, ఆ ట్రాన్స్ఫారం ప్రజలకు విద్యుత్ షాక్ రాకుండా రక్షణ కవచంగా ఇరువైపులా కంచెను విద్యుత్ కి సంబంధించిన అధికారులు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు..




# అనాథ మహిళ అంత్యక్రియలకు కుంభం ఆర్థిక సహాయం

**నారాయణపేట జూన్ 5(జనంసాక్షి):** అనాథగా జీవిస్తూ మృతి చెందిన ఓ వృద్ధ మహిళ అంత్యక్రియల కోసం శుక్రవారం డిసిసి మాజీ అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ధన్వాడ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పార్వతమ్మ (60) నిన్న గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమెకు దగ్గరి కుటుంబ సభ్యులు లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించడం కష్టంగా మారింది. ఈ విషయాన్ని స్థానికులు కుంభం శివ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. మృతురాలికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించాలని సూచిస్తూ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపేట సివిఅర్ భవన్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి మృతురాలి దూరపు బంధువుకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. సలీం, సీనియర్ నాయకులు ఎండి. గౌస్, కోట్ల. రవీందర్ రెడ్డి,ఆర్టివో బోర్డ్ డైరెక్టర్ పోషల్ రాజేష్, పళ్ళ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# గద్వాల జట్టుపై నారాయణపేట విజయం

**నారాయణపేట, జూన్ 5 (జనంసాక్షి):** నారాయణపేట బాలాజీ ఐటిఐ కాలేజీ మైదానంలో ఎచ్ సిఎ ఆధ్వర్యంలో శుక్రవారం అండర్ శుక్రవారం 16 ఏళ్ల క్రికెట్ మ్యాచ్‌లో గద్వాల నారాయణ పేట జట్లు తలపడగా ఈ మ్యాచ్ లో గద్వాల పై నారాయణపేట జట్టు విజయం సాధించిందని క్రికెట్ సమ్మర్ కోచింగ్ కార్యదర్శి రమణ తెలిపారు.ఎచ్ సి ఎ పరిశీలకుడు మన్నాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మ్యాచ్ లో గద్వాల జట్టు మొదటి బ్యాటింగ్ చేసి 114 పరుగుల కు ఆలోట్ అయింది.అనంతరం బ్యాటింగ్ చేసిన నారాయణపేట జట్టు 7 వికెట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.ఈ సందర్భంగా ఎచ్ సి ఎ.పరిశీలకుడు మన్నాన్ మాట్లాడుతూ గెలుపు ఓటమి సహజమని ఒదిన వారు గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ లు క్రీడాకారులు పాల్గొన్నారు.



# పచ్చని ప్రకృతి పల్లె ప్రజల ప్రాణాలకు ఊపిరి

**మల్దకల్ జూన్ 5(జనంసాక్షి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ ఒక్క చెట్టు నాటితే, వందల ప్రాణాలకు ఊపిరి పోసినట్లే అంటూ నినాదం చేస్తూ గ్రామస్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు.పచ్చని తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,సెక్రటరీ శేఖర్,వార్డ్ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# బర్డ్‌వాక్ కార్యక్రమం విజయవంతం చేయాలి

**- జిల్లా అటవీ శాఖ అధికారి జోజీ**

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 5 (జనంసాక్షి):** ప్రకృతి పరిరక్షణ, పక్షుల సంరక్షణపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహించబడే బర్డ్‌వాక్ కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు. రేపు జరగబోయే బర్డ్‌వాక్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు పాల్గొననున్నారని, పోచారం ల్యాండ్‌స్కేప్ యొక్క గొప్ప పక్షి వైవిధ్యం మరియు సహజ వారసత్వం పట్ల ప్రశంసను ప్రోత్సహించడానికి, 06.06.2026 తేదీన ఉదయం 6.30 నుండి 8.00 గంటల వరకు పోచారంలోని డిబిసిలో నిర్వహించబడే బర్డ్‌వాక్‌లో ప్రజలందరూ పాల్గొనాలని, పోచారం జలాశయం, అభయారణ్యం చుట్టూ ఉన్న పోచారం ప్రాంతం, వలస నీటి పక్షులు, కొంగలు,ఐబిస్‌లు,బాతులు అనేక అటవీ ప్రాంతాలతో సహా విభిన్న పక్షి జీవనానికి ప్రసిద్ధి చెందిందన్నారు. ఇది ఒక ముఖ్యమైన పక్షి వీక్షణ గమ్యస్థానంగా నిలుస్తుందనీ ప్రకృతి ప్రేమికులు, విద్యార్థులు, అధికారులు పాల్గొని వివిధ రకాల పక్షులను వీక్షించాలని, పక్షుల జీవన విధానం, వలస పక్షుల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర గురించి పక్షుల సంరక్షణకు ప్రతిఒక్కరూ తమ వంతు బాధ్యతగా చెట్లు నాటడం, నీటి వనరులను కాపాడడం, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం అవసరం అన్నారు. ప్రకృతిని దగ్గరగా ఆస్వాదిస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవడానికి బర్డ్‌వాక్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



# గ్రామ సభల ద్వారా ప్రజలకు దిశా నిర్దేశం

**- సభలో పాల్గొన్న సర్పంచుల ఫోరం మెదక్ జిల్లా అధ్యక్షులు మన్నె కళ్యాణ్**
**- గ్రామ అభివృద్ధికి ఎల్లవేళల కృషిచేస్తా**
**- ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములే**



**మనోహరాబాద్ జూన్6 (జనంసాక్షి):** మనోహరాబాద్ మండల పరిధిలో కొనాయిపల్లి పిటి రంగాయపల్లి, కొండాపూర్, గ్రామాల్లో గ్రామ సభల్లో ప్రజలకు భవిష్యత్తు ప్రణాళికలు పలు అంశాలపై ప్రజలకు సుదీర్ఘంగా అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ సెక్రటరీలు ప్రతి గ్రామంలో గ్రామస్తులచే గ్రామంలో ఉన్న సమస్యలపై అందరి బాధ్యత ఉండాలని ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధికి ప్రతి పనికి బాధ్యత వహించాలని ప్రతిజ్ఞ చేయించారు.

మానవ మనుగడకు సురక్షిత నీరు ప్రజలకు చాలా అత్యంత అవసరం త్రాగడానికి వంట చేసుకోవడానికి ఎలాంటి హానికరమైన రసాయనాలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కలుషితమైన నీరు తాగడం వలన టైఫాయిడ్ డమేరియా వ్యాధులు వస్తాయని సురక్షిత నీరు ఈ ప్రమాదాలు అన్నిటిని నివారిస్తుందని ప్రజలకు నీటి స్వచ్ఛత తప్పకుండా అవసరం నీటిలో హానికరమైన బ్యాక్టీరియా వైరస్ లు పురుగు మందులు విషపూరిత రసాయనాలు వాడకూడదని ఘన వ్యర్థాల నిర్వహణలో తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు తడి చెత్త పొడి చెత్త లను వేరు వేరు చేయాలని వేరు చేసిన చెత్తను గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక వాహనాల ద్వారా సేకరించి ప్రాసెసింగ్ కేంద్రాలకు రవాణా చేస్తారని మొక్కల పెంపకం ద్వారా కాలుష్య నివారణ పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని గాలిలో కర్బనఉద్గారాలను తగ్గించడం ఆహార భద్రత పండ్లు పూలు ఆయిల్ ఫామ్ చెట్లను పెంచి అధిక లాభాలు రైతులు పొందాలని తెలిపారు. భూసార సంరక్షణకు భూమి కోతలను అరికట్టడం అడవుల విస్తీర్ణం కూడా పెంచవచ్చు ప్రత్యేక సమగ్ర సవరణ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటర్లుగా నమోదు చేయడం మరణించిన వారి పేర్లను తొలగించడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఇంటింటి సర్వే ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల అభ్యంతరాలు క్లైమాక్స్ ఓటర్ల జాబితాపై రకరకాల సందేహాలు కొత్తగా పేరు చేర్చడానికి దరఖాస్తులు సమర్పించాలని వర్షకాల సన్నద్ధతలో భాగంగా ముందు జాగ్రత్తగా విపత్తు నిర్వహణ ఆరోగ్య రక్షణ వ్యవసాయం ఇందిరమ్మ ఇండ్ల నిర్వహణ రెండవ విడత దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. లోతట్టు ప్రాంతాల అప్రమత్తత వరదలు వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని తాగునీటి కాలుష్యం మురుగునీరు తాగునీరు కలవకుండా ప్రత్యేక గొట్టాలను ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని రైతులు విద్యుత్ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ విద్యుత్ అధికారులకు తెలిపారు. వర్షాలు పడుతున్నప్పుడు విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని తెగిన వైర్లు ఉంటే అధికారులకు సమాచారం అందించాలని ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ విజయ్ కుమార్ మూడు గ్రామాల సర్పంచ్ లు మన్నె కళ్యాణ్, భాగ్యలక్ష్మి యాదగిరి యాదవ్,పంచాయతీ సెక్రెటరీలు పాలకమండలి వార్డు సభ్యులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభకు తరలిన మండల కాంగ్రెస్ నాయకులు



**ఉర్కొండ జూన్ 05, (జనంసాక్షి):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జడ్చర్ల పట్టణంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వారి ఎత్తున బహిరంగ సభకు బయలుదేరారు. మండల అధ్యక్షులు ఆయుబ్ పాషా ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచులు బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, ఏర్పాటుచేసిన బస్సులలో తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి అయిన చాలా రోజుల తర్వాత నియోజకవర్గానికి రావడంతో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సభకు వారి సంఖ్యలో ప్రజల సమీకరణ చేశారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరాపై అధికారుల ఆకస్మిక తనిఖీ

**మానపాడు జూన్ 05 (జనంసాక్షి):** మానపాడు మండలములో మిషన్ భగీరథ పంప్ హౌస్, పైప్‌లైన్ వ్యవస్థను డీఈ గారు తనిఖీ చేశారు. మానవపాడు, అమరవాయి గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు పది రోజుల నుండి రావడం లేదు ప్రజలు నీళ్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారు, కనీసం తాగడానికి ఒక బిందె కూడా రావడం లేదు. దయచేసి జూరాల దగ్గర రెండు మోటార్లు ఆన్ లో నడుస్తున్నాయి మూడవ మోటారు కూడా ఆన్ చేసి మా గ్రామాల ప్రజల నీటి కష్టాలు తీర్చమని మానవపాడు సర్పంచ్ రాజేంద్రప్రసాద్,, అమరవాయి సర్పంచ్ హుస్సేన్,, వార్డు మెంబర్ రాజేష్ మరియు మానవపాడు అమరవాయి గ్రామ ప్రజలు వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డీఈ గారు పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మానవపాడు సర్పంచ్ రాజేంద్రప్రసాద్, అమరవాయి సర్పంచ్ హుస్సేన్,, వార్డ్ మెంబర్ రాజేష్ పాలుగోన్నారు



# తువ్వాల పాట విడుదల చేసిన ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న




**ఉర్కొండ జూన్ 05, (జనంసాక్షి):** మనిషి జీవితంలో తువ్వాల యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ కవి, రచయిత రామ్ పెరుమాండ్ల రాసిన తువ్వాల పాటను ప్రముఖ కవి, వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న శుక్రవారం రోజు విడుదల చేశారు. కార్యక్రమంలో మాట్లాడుతు కవి సామాజిక స్పృహతో ఉండాలని ఇలాంటి అంశం ఎంచుకొని పాట రాయడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి కవులను ,కళాకారులను ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పి.కె మెలోడీస్ యూట్యూబ్ ఛానెల్ ద్వారా వాటను విడుదల చేశారు.కార్యక్రమంలో పాటను నిర్మించిన మాధారం సర్పంచ్ చిక్కొండ్ర మల్లేష్ ,గాయకుడు కేషమల్ల అనిల్ ,సురేష్ నరేష్ ,యూటీఫ్ సీనియర్ నాయకులుపులిజ్వాలా పరుశరాములు, రామంజనేయ రెడ్డి,బిరుదు కురుమయ్య పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

**- బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగుయ్య**



**వెల్దండ మే 05 (జనంసాక్షి) :** వెల్దండ మండలం లోని చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన సిర్సనగండ్ల చెన్నమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతురాలి కి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలను అందజేశారు. కుటుంబ సభ్యులు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోపిరెడ్డి రాఘవరెడ్డి, మాజీ ఎంపీటీసీ చలిచీమల నిరంజన్, మాజీ వార్డు సభ్యులు తాండ్ర శేఖర్,బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము నాగయ్య,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి రవికుమార్, జంగిలి ప్రవీణ్, కర్నేకంటి వెంకటయ్య, మావిళ్ళ గణేష్, ఈదులపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూతపడిన పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



**మల్దకల్, జూన్ 5(జనంసాక్షి):** జీరో ఎన్రోల్మెంట్ మూతబడిన పాఠశాల అయిన ప్రాథమిక పాఠశాలశేషంపల్లి గ్రామాన్ని శుక్రవారం మండల విద్యాధికారిసురేష్, సిఆర్పిపరమన్న, ఉపాధ్యాయురాలు ప్రశాంతితో కలిసి సందర్శించి గ్రామ సర్పంచ్ కాంతమ్మ, వార్డ్ మెంబర్లు, అంగన్వాడి టీచర్ అనిత సహకారముతో విద్యార్థుల తల్లితండ్రులను కలిసి శేషంపల్లిలో విద్యార్థులు లేకపోవడం వల్ల మూతబడిన పాఠశాలను తిరిగి ఈ సంవత్సరము పునః ప్రారంభించ డానికిఏర్పాట్లు చేయడము జరిగింది.

# ప్రీ-ప్రైమరీ పాఠశాలల టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ



**మల్దకల్ జూన్ 5(జనంసాక్షి):** మండల కేంద్రం లోని మల్దకల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ప్రారంభం కానున్న ప్రీ-ప్రైమరీ తరగతుల్లో బోధన కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా సాగింది. విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఈ ప్రక్రియను నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన మహిళా అభ్యర్థులు,ఉపాధ్యాయ పోస్టుల కొరకు తమ విద్యార్హత ధ్రువపత్రాలతో విచ్చేసి దరఖాస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓమాట్లాడుతూమండలంలో ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు.చిన్న వయస్సు నుంచే పిల్లలకు నాణ్యమైన పునాదివిద్యనుఅందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్యఉద్దేశమన్నారు.వచ్చిన దరఖాస్తులను మెరిట్ నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా పరిశీలించి తగిన అభ్యర్థులను ఎంపిక చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది, సిఆర్పీలు పాల్గొన్నారు.

# రైతులకు వీలైనంత త్వరగా ఖాతాల్లో నగదు పడే విధంగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి బ్యూరో జూన్ 5 (జనంసాక్షి):** వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేసి, రైతులకు వీలైనంత త్వరగా ఖాతాల్లో నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా మండలాల్లోని ఐకెపి, పి ఏ ఎస్ ఎస్ సెంటర్ల వారీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పరిస్థితిపై ఆరా తీసి అధికారులకు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేసి, రైతులకు వీలైనంత త్వరగా ఖాతాల్లో నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే కాంట చేసి తరలింపునకు సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని తరలించేందుకు కావలసినన్ని లారీలను పంపాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. లారీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు కావలసినని లారీలను అందించి సహకరించకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

నేటి నుంచి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కవర్లు చర్యలు తీసుకోవాలని, వాహనాలలో లోడ్ చేసిన ధాన్యం పైన కూడా టార్పాలిన్లు కప్పి ఉంచాలని సూచించారు.ఏ ఏ కొనుగోలు కేంద్రాల్లో ఎన్ని వాహనాలు అవసరము అని కలెక్టర్ ఆరా తీసి, ధాన్యం రవాణా కోసం అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లకు తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు ట్యాబ్ ఎంట్రీలు వేగంగా పూర్తి చేసి, రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులు ఇబ్బంది పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, జిల్లా పౌరసరఫరాల కార్పొరేషన్ మేనేజర్ ఆంజనేయులు, డిఆర్డిఓ ఉమాదేవి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి నాయకులను నిర్బంధం చేసిన పోలీసులు




**తెలకపల్లి జూన్05 (జనంసాక్షి):** వట్టెం రిజర్వాయర్‌కి సీఎం రేవంత్ రెడ్డి వస్తుండడంతో తెలకపల్లిలో బిఆర్ఎస్వి నాయకులను 11 మందిని ముందస్తు అరెస్ట్ చేసినట్టు స్థానిక ఎస్సై రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భాషమోని సత్యం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నీటి ప్రాజెక్టులు అభివృద్ధి చేయమంటే కాలాన్ని వృధా చేస్తూ, ప్రాజెక్టులకు స్పష్టమైన డిపిఆర్ ప్రకటించకుండా పిక్నిక్ టూర్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రాజెక్టులను అభివృద్ధి చేయమని అడిగిన బిఆర్ఎస్వీ నాయకులను అక్రమాలు చేయడం సమంజసం కాదని హెచ్చరించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకి స్పష్టమైన బడ్జెట్ ని కేటాయించి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వారితోపాటు తెలకపల్లి వార్డ్ నెంబర్ కొమ్ము రాకేష్, బిఆర్ఎస్వి నాయకులు రెడ్డపాకుల శివశంకర్, సొంట్టే,చందు, బల్మూరు మల్లేష్, పెద్దపల్లి కృష్ణ, రెడ్డపాకుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పర్యావరణ దినోత్సవం



**తెల్కపల్లి, జూన్ 05(జనంసాక్షి):** మండల కేంద్రంలో, పరిసర గ్రామాల్లో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని యోగ భవనంలో తెల్క్ భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భవిష్యత్ తరాల కోసం ప్రకృతిని రక్షించాలని కోరారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ నిబంధనలతో పనిచేయాలని అన్నారు. రాబోయే వర్షాకాలంలో ప్రతి ఒక్కరు చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి రమణ రెడ్డి, సీనియర్ నాయకులు ఆకుల కృష్ణ, జూలూరి భీమయ్య, ఓబిస మోర్చా మండల నాయకులు మధుసూదన్ గౌడ్, మండల ఉప అధ్యక్షులు ఈర్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థాన భూముల అక్రమ సాగుపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల వినతి

**వీపనగండ్ల, జూన్ 6 (జనంసాక్షి):** వీపనగండ్ల గ్రామ పరిధిలో ఉన్న శ్రీ చిన్న కేశవస్వామి దేవస్థానానికి చెందిన సుమారు 32 ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా సాగు చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు.ఈ విషయమై తహసీల్దార్ ఖాజా మైనుద్దీన్ కు గ్రామ ప్రజలు వినతిపత్రం సమర్పించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామస్థుల వివరాల ప్రకారం, దేవస్థాన భూమిలో సుమారు 32 ఎకరాల భూమిని ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు అనేక సంవత్సరాలుగా అక్రమంగా సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ భూముల నుంచి దేవస్థానానికి ఎలాంటి కౌలు ఆదాయం అందకపోవడంతో ఆలయ అభివృద్ధి నిలిచిపోయిందని, నిత్య పూజలు, దీపారాధనలు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. దేవస్థాన భూములను ప్రభుత్వం నిబంధనల ప్రకారం కౌలుకు ఇచ్చి, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర అర్హులైన రైతులకు సాగు అవకాశాలు కల్పించాలని గ్రామస్థులు కోరారు. భూములను సాగు చేసేందుకు ముందుకు వచ్చే సామాన్య ప్రజలను కొందరు అడ్డుకోవడంతో పాటు కేసులు పెడుతున్నారని ఆరోపించారు.దేవస్థాన భూములపై ఉన్న



అక్రమ ఆక్రమణలను తొలగించి, భూములను స్వాధీనం చేసుకుని పారదర్శకంగా కౌలుకు ఇవ్వాలని, దేవాలయ భూముల ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి,నిత్య పూజలు, ధూపదీప నైవేద్యాల నిర్వహణకు వినియోగించాలని గ్రామ ప్రజలు అధికారులను కోరారు.ఈ అంశంపై రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.గడ్డల రాముడు, ముత్యాలు, ఆంజనేయులు, చెన్నకేశవులు, గడ్డల ఆంజనేయులు తదితరులు కలిసి మండల తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు.